‘పది’లో అల్ఫోర్స్ విద్యార్థుల విజయకేతనం



కొత్తపల్లి(కరీంనగర్): మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్రలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ వావిలాలపల్లిలోని టైనీటాట్స్‌లో విద్యార్థులను మంగళవారం అభినందించారు. మొత్తం 135 మంది 10 జీపీఏ, 139 మంది 9.8, 113 మంది 9.7 జీపీఏ, 747 మంది 9 జీపీఏ, ఆపైన సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఒక ప్రణాళికతో విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల పట్టుదల వల్లే అల్ఫోర్స్ అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ప్రిన్సిపాళ్లు, టీచర్లు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్: పదోతరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా.. 24 మంది 10 జీపీఏ, 20 మంది 9.8 జీపీఏ సాధించారు. 210 మందిలో 37 శాతం 9.5, 61 శాతం విద్యార్థులు 9 ఆపై జీపీఏ, 85 శాతం 8 జీపీఏ సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీపీఏ 88 శాతం మంది సాధించారు. విద్యాసంస్థల అధినేత ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. పారమిత విద్యాసంస్థల్లో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత ప్రసాద్, రాకేశ్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం.ప్రసాద్, హన్మంతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.



సిద్ధార్థ ప్రభంజనం

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్ మంకమ్మతోట, భగత్‌నగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ సాధించి ప్రభంజనం సృష్టించినట్లు విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. 32 మంది 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. 21 మంది 9.8 జీపీఏ సాధించగా.. 176 మంది 9 జీపీఏ ఆపైన సాధించారని తెలిపారు. విద్యాసంస్థల నుంచి 307 మంది పరీక్షకు హాజరు కాగా, 99 శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

క్లుప్తంగా

ఇంకుడు గుంతలు పూర్తి చేయాలి

కరీంనగర్ కార్పొరేషన్: లక్ష్యానికి అనుగుణంగా నగరంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని మే నెలాఖరు లోగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.

ట్రినిటిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్



కరీంనగర్‌రూరల్: బొమ్మకల్‌లోని ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థులకు బంధన్ బ్యాంక్, వల్లీ ఎంటర్‌ప్రైజ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటర్వ్యూలు నిర్వహించి 65 మందిని ఎంపిక చేశారు. బంధన్ బ్యాంకులో ఆర్‌ఈలుగా 13, ఓఈలుగా 5, ఆర్‌వోలుగా 12 మంది, వల్లీ ఎంటర్‌ప్రైజ్‌లో టెక్నీషియన్లుగా 17, క్యూసీలుగా 18 మంది ఎంపికయ్యారు. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ నాగేంద్ర సింగ్, ఏవో రాధాకృష్ణ, ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరణ

సప్తగిరికాలనీ(కరీంనగర్): గాంధీ గుడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ఓటర్ చైతన్య యాత్ర కరపత్రాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రామరాజు, జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ సంపతి రమేశ్, సభ్యుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో విజయాలు సొంతం

కరీంనగర్‌సిటీ: క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో విజయాలను సాధించవచ్చని సివిల్స్ 27, 739 ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఎస్సారార్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన సివిల్స్ సాధన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సివిల్స్ విజేతలకు కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కేడెట్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులు, ఆడపిల్లలు విజయాలు సాధిస్తున్నారన్నారు. అనంతరం వారిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.రాజయ్య, ప్రమోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస్, పరీక్షల నియంత్రణ అధికారి మల్లారెడ్డి, కళాశాల పాలనాధికారి కామరాజు, వరప్రసాద్, నాయుడు, సురేశ్ కుమార్, చంద్రమౌళి, శారద, అధికారి రాజు పాల్గొన్నారు.

పుస్తక సమీక్షకు తరలిరావాలి

కరీంనగర్‌కల్చరల్: మే 4న సాయంత్రం 6 గంటలకు ఆర్వీఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో ఎమర్జింగ్ భారత్ అంశంపై సెమినార్, శాంతగుప్త రాసిన 101 కారణాలు పుస్తకంపై సమీక్షకు కరీంనగర్ పౌరులు తరలిరావాలని ప్రజ్ఞాభారతి చైర్మన్ డాక్టర్ ఎల్.రాజభాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు.

వేసవి శిక్షణ శిబిరానికి ఆహ్వానం

కరీంనగర్‌కల్చరల్: చినజీయరుస్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి, జెట్ ఆధ్వర్యంలో మే 3 నుంచి 18 వరకు సప్తగిరికాలనీ కోదండ రామాలయంలో ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ప్రజ్ఞ వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు కె.గౌతమరావు ఒక ప్రకటనలో తెలిపారు. 8 నుంచి 16 సంవత్సరాల బాలబాలికలు శిక్షణకు అర్హులని, శిక్షణలో శ్లోకాలు, కీర్తనలు, భజనలు, నైతిక కథలు, యోగా, ధ్యానం, పండుగల విశిష్టత, రామాయణ, భారత, భాగవతాల్లోని కొన్ని అంశాలు, ఋషుల చరిత్రలు, ఆటలు నేర్పుతారన్నారు.

పదోతరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న వాణినికేతన్ పాఠశాల డైరెక్టర్ రేణుక



విద్యార్థులను అభినందిస్తున్న సువిద్య పాఠశాల యాజమాన్యం

కరీంనగర్: పదోతరగతి ఫలితాల్లో పలు పాఠశాలలు సత్తా చాటాయి. వాణినికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 52 శాతం విద్యార్థులు 9 జీపీఏ, 10 జీపీఏతో అఖండ విజయం సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచారు. నలుగురు విద్యార్థులు డి.శశాంక్, ఎం.భువన విజయ్, కె.కశ్యప వర్ధ, ఎస్.సాయిలాస్య 10 జీపీఏలు సాధించారు. సమాజాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులను తయారు చేయడం వాణినికేతన్ ప్రత్యేకత అని డైరెక్టర్ పి.రేణుక అన్నారు. విద్యార్థులను పి.రేణుక, ఉపాధ్యాయులు అభినందించారు.

సువిద్య పాఠశాల..

విద్యానగర్‌లోని సువిద్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సొంతం చేసుకున్నారు. మొత్తం 19 మందిలో ముగ్గురు 10 జీపీఏ, ముగ్గురు 9.8 జీపీఏ, ఇద్దరు 9.5 జీపీఏ సాధించారు. కరస్పాండెంట్ మట్టతిల్ బాబు, ప్రిన్సిపాల్ మధుకుమార్, అకాడమిక్ ఇన్‌చార్జి శేషు మని, ఉపాధ్యాయులు అభినందించారు.

రత్నం గ్లోబల్..

విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 11 మంది 10 జీపీఏ, 17 మంది 9.8, 13 మంది 9.7, 60 మంది 9 జీపీఏ, ఆపై ర్యాంకులు సాధించారు. వ్యవస్థాపకుడు కె.రత్నయ్య, కరస్పాండెంట్ కె.రమేశ్, ప్రధానోపాధ్యాయుడు కె.ప్రవీణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

లారెల్ స్కూల్‌లో..

సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్‌లో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. పది మంది 10 జీపీఏలు సాధించగా, పది మంది 9.8 జీపీఏ, మొత్తం 41 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా సాధించారు. కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బి.మంజులరావు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న రత్నం గ్లోబల్ స్కూల్ యాజమాన్యం



విద్యార్థులను అభినందిస్తున్న లారెల్ స్కూల్ ప్రిన్సిపాల్ మంజులరావు



విద్యార్థులను అభినందిస్తున్న భగవతి ఆర్విన్‌ట్రీ పాఠశాల యాజమాన్యం



విద్యార్థులను అభినందిస్తున్న జాన్సన్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం

భగవతి ఆర్విన్‌ట్రీ విజయదుందుభి

కరీంనగర్: భగవతి ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని, చాలా ఆనందంగా ఉందని పాఠశాలల చైర్‌పర్సన్ బి.రమణరావు అన్నారు. జి.రేవంత్‌రెడ్డి, వి.ప్రణతి, టి.కీర్తన, డి.శ్రీవాణి, పి.సాత్విక, టి.సంతోష్ 10 జీపీఏ సాధించారన్నారు. మొత్తం 53 మందిలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు విద్యార్థులు 9.8, ఒకరు 9.7, తొమ్మిది మంది 9.5 సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. బి.రమణారావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

జాన్సన్ అండ్ కోరా..

జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఎం.సంహిత 10 జీపీఏ, ఎస్.వైష్ణవి 9.8, సీహెచ్ హరిణి 9.8, వి.సహస్ర 9.8, సీహెచ్ వైష్ణవి 9.7, ఎ.సాత్విక్ 9.7, కె.మైథిలి 9.7, పి.సంజన 9.7 జీపీఏ, కోరా విద్యార్థులు వి.అక్షిత 9.7, ఎ.శ్రావ్య 9.3 జీపీఏ సాధించారు. డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యం

సత్తా చాటిన నారాయణ



ఎ.పూజ



జి.స్వాతి

కరీంనగర్: స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఏజీఎం చైతన్యరావు మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నారాయణ పాఠశాలల ఆరు బ్రాంచ్‌లకు సంబంధించి విద్యార్థులు, యాజమాన్యంతో ప్రతిభ సమావేశం నిర్వహించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎల్లాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ సాధించారని తెలిపారు.

ఆక్స్‌ఫర్డ్‌లో..

రాంనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఎ.పూజ, జి.స్వాతి 10 జీపీఏ, ఎ.సింధూజ, ఎస్.రాంచరణ్ 9.8, బి.అశ్విత 9.7 జీపీఏ సాధించారు. 9 ఆపైన జీపీఏను 47 శాతం మంది సాధించారు. కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య అభినందించారు.



మానేరు ఆణిముత్యాలు

సప్తగిరికాలనీ(కరీంనగర్): మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి.అక్షయ, జె.జాహ్నవి, ఎస్.అక్షయ, కె.దీపాన్విత 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. 11 మంది 9.8 జీపీఏ, 9.7 జీపీఏ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది సాధించారన్నారు. 9 జీపీఏ ఆపైన 66 మంది సాధించినట్లు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డి, ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ప్యారడైజ్ జయకేతనం



కొత్తపల్లి(కరీంనగర్): రేకుర్తిలోని ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ డా.పోతిరెడ్డి ఫాతిమా రెడ్డి తెలిపారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. జె.సాద్విక, వి.శివాని, పి.హాసిని, బి.శరణ్య, కె.సతీష్‌రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీతబస్సుమ్ 10 జీపీఏ సాధించగా, 17 మంది 9.8, 15 మంది 9.7, 53 మంది 9 జీపీఏ సాధించారని చెప్పారు. అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారమిచ్చిన వినోద్‌కుమార్



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి, రాణి రుద్రమ

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారమిచ్చారని, తనది కాని భూమిని కూడా తనదిగా అఫిడవిట్‌లో పేర్కొన్నారని, ఆస్తుల వివరాలు కూడా పూర్తిగా పేర్కొనలేదని, వినోద్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువైందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంద్ర నలిని, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ మేయర్ డి.శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్‌చంద్ర, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి



మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్‌రూరల్: బీఆర్ఎస్ గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ మండలం చామనపల్లిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీపీ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ వి.నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పి.శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా, మండల అధ్యక్షులు వినయ్, బి.తిరుపతి, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం చేసిన నగర మేయర్

కరీంనగర్: ప్రజల సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్‌లోని 33వ డివిజన్ భగత్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. నరేందర్, బాలు, అనిల్, హామీద్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: చింతకుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం వైస్ ఎంపీపీ భూక్య తిరుపతినాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. యువజన విభాగం మండల అధ్యక్షుడు గుర్రాల జయప్రకాశ్‌రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షుడు చాంద్ పాషా, గడ్డి ప్రదీప్, లచిరెడ్డి, బానోత్ శ్రీకాంత్, స్వప్న, వరలక్ష్మి, నరేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములవ్వాలి

కరీంనగర్‌టౌన్: అభివృద్ధి, సంక్షేమాన్ని అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలిపేందుకు కృషి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేసే బాధ్యత ప్రజలే తీసుకోవాలని, వంద శాతం ఓటింగ్‌తో ఓటర్లు భాగస్వాములవ్వాలని బీజేపీ రాష్ట్ర నేత కొట్టె మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కరీంనగర్‌లోని విద్యానగర్ కొత్తయాస్వాడ ప్రాంతాల్లో శ్రేణులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. బీజేవైఎం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండారపు సంపత్, బండ రమణారెడ్డి, న్యాత ప్రవీణ్, పాలోజి ప్రదీప్, అరుణ్, చైతన్య, అనిల్, శివమణి, ప్రశాంత్, రాకేశ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఇసపెల్లి మహేశ్, సృజన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి: మల్కాపూర్ గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి మండల ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి, నాయకులు బండారి ఆంజనేయులు, కీచర విష్ణుప్రసాద్‌రావు, డేగునూరు నర్సింగ్, గంట శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి శ్రీశ్రీ సాహిత్యం

కరీంనగర్‌కల్చరల్: శ్రామిక జీవన సౌందర్యాన్ని గుర్తించి శ్రమ జీవుల పక్షాన నిలిచి కలాన్ని ఖడ్గంగా మలచి శ్రమకు పట్టం కట్టి కవిత్వం చెప్పిన శ్రీశ్రీ సాహిత్యం సమాజానికి దిక్సూచి అని తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాగుడుల రాములు అన్నారు. మంగళవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీశ్రీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమాజం పది తరాలపాటు అన్యోన్యంగా, సామరస్యంగా జీవించాలంటే శ్రీశ్రీ సాహిత్యం అవసరమన్నారు. సమాజంలో హెచ్చు తగ్గులున్నంత కాలం శ్రీశ్రీ సాహిత్యం పట్ల రోజురోజుకి ఆదరణ పెరుగుతుందని అన్నారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే..



కరీంనగర్ కార్పొరేషన్: ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని 58వ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు కూతుళ్లు రచన, రితికతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు కొరివి అరుణ్ కుమార్, పెంచాల లక్ష్మణ్ రావు, జూపాక సుదర్శన్, గొట్టె బాబు, దాచవరం సురేందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, సతీశ్ రావు, వెన్నం రజితా రెడ్డి, కిరణ్ రెడ్డి, నీర్ల సబిత, మీరాజ్, భారీ, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్(కరీంనగర్): కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక అడహక్ కమిటీ కన్వీనర్ కొరివి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని ప్రతిమ మల్టీప్లెక్స్ సమావేశ మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. బీజేపీతో పేదలకు ఒరిగిందేం లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కొరివి వేణుగోపాల్, కోకన్వీనర్లుగా గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, మార్వాడి సుదర్శన్, వసీముద్దీన్ హైమద్, సలహాదారులుగా వర్ణ వెంకటరెడ్డి, ఎంఏ మతిన్ ఎన్నికయ్యారు.

పోలీసులకు సన్మానం

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ కమిషనరేట్‌లో సేవలందించిన ఇద్దరు పోలీసుల ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో వారిని సన్మానించారు. కమిషనరేట్లో ఎస్సైగా మొహమ్మద్ ఆరిఫుద్దీన్ 42 సంవత్సరాలు, హెడ్ కానిస్టేబుల్‌గా సారంగధర 35 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలందించారు.

జిల్లా జైలు సందర్శన

కరీంనగర్‌క్రైం: జిల్లా జైలును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కె.వెంకటేశ్ మంగళవారం సందర్శించారు. జైలులో ఉన్న ఖైదీల యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడుతూ.. ఫోక్సోయాక్టు, ఎన్‌డీపీఎస్, మోటార్ వెహికిల్, సీనియర్ సిటిజన్ యాక్టు, 498ఏ యాక్టుతోపాటు పలు చట్టాలపై అవగాహన కల్పించారు.

చర్యలు తీసుకోండి

కరీంనగర్‌టౌన్: రిజర్వేషన్ల అంశంపై ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ మాట్లాడిన విషయాన్ని తప్పుడుగా పోస్ట్ చేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్: ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను మంగళవారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్ ఆవిష్కరించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తోందని ధ్వజమెత్తారు. ఈనెల 3న జరిగే వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

‘కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్రం’

కరీంనగర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య అన్నారు. మేడే వాల్ పోస్టర్లను పద్మనగర్‌లోని సివిల్ సప్లయ్ గోదాంలో హమాలీ కార్మికులతో ఆవిష్కరించారు.



సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్ ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899